**వెంషియన్, లావో PDR లో జరగనున్న 14 వ ASEAN-భారత్ సదస్సు మరియు 11వ ఈస్ట్ ఆసియా సదస్సు (సెప్టెంబర్ 08, 2016)**

సెప్టెంబర్ 01, 2016

1. లావో PDన ప్రధాన మంత్రి HE Mr. తొంగ్లోన్ సిసోలిత్ ఆహ్వానం మేరకు 8 సెప్టెంబర్ 2016 న వెంషియన్, లావో PDన లో జరగనున్న 14 వ ASEAN-భారత్ సదస్సు మరియు 11వ ఈస్ట్ ఆసియా సదస్సు లలో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోది పాల్గొననున్నారు. ఈ సదస్సులలో 10 ASEAN మరియు 18 ఈస్ట్ ఆసియా సదస్సు లో పాల్గొనే దేశాల నుండి దేశాధినేతలు/ప్రభుత్వాధినేతలు పాల్గొనున్నారు. సదస్సు మార్జిన్స్ లో, ప్రధాన మంత్రి పలువురు నేతలతో ద్వైపాక్షిక సమావేశాలు జరుపుతారు.

2. నవంబర్ 2014 లో మయన్మార్ లో జరిగిన 12 వ ASEAN-భారత్ సదస్సు మరియు 9 వ ఈస్ట్ ఆసియా సదస్సు లో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోది 'యాక్ట్ ఈస్ట్ పాలసీ' ప్రకటించిన తరువాత ASEAN మరియు విస్తృత ఆసియా పసిఫిక్ ప్రాంతంతో భారత సంబంధాలు మరింత వేగాన్ని అందుకున్నాయి.

3. 14 వ ASEAN-భారత్ సదస్సు లో, ప్రధాన మంత్రి మరియు ASEAN నేతలు ASEAN-భారత్ సహకారాన్ని సమీక్షిస్తారు మరియు రాజనైతిక-భద్రత, ఆర్థిక మరియు సాంఘిక-సాంస్కృతిక సహకారం అనే మూడు స్తంభాల క్రింద ఈ సహకారం యొక్క భవిష్యత్తు మార్గాన్ని చర్చిస్తారు. పరస్పర ఆసక్తి మరియు ఆందోళన కలిగించే ప్రాంతీయ మరియు అంతర్జాతీయ అంశాలపై కూడా వారు అభిప్రాయాలు పంచుకొంటారు. 2017 లో ASEAN తో భారత్ చర్చా భాగస్వామ్యం మొదలయ్యి 25 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా, ప్రధాన మంత్రి ఆ సందర్భాన్ని పురస్కరించుకొని జరిగే అనేక స్మారక కార్యక్రమములు గురించి కూడా ప్రకటించనున్నారు.

4. ASEAN 2012 నుండి భారత్ కు వ్యూహాత్మక భాగస్వామిగా వున్నది. భారత్ మరియు ASEAN ల మధ్య ఒక సదస్సు స్థాయి, మరియు విదేశీ వ్యవహారాలు, వాణిజ్యం, పర్యాటక రంగం, వ్యవసాయం, పర్యావరణం, పునరుత్పాదక శక్తి మరియు టెలీ కమ్యూనికేషన్స్ అంశాలపై 7 మంత్రి స్థాయి సమావేశాల తో కూడుకుని, ఎప్పటికప్పుడు సమావేశమయ్యే 30 చర్చా యంత్రాంగాలు వున్నాయి. విదేశీ వ్యవహారాల రాజ్య మంత్రి జనరల్ (డా.) శ్రీ వి.కె. సింగ్ (రిటైర్డ్) ఇటీవల జులై 25-26, 2016 న వెంషియన్ లో జరిగిన ASEAN-భారత్ విదేశాంగ మంత్రుల సమావేశం మరియు EAS విదేశాంగ మంత్రుల సమావేశం లో పాల్గొన్నారు. వాణిజ్యం మరియు పరిశ్రమల రాజ్య మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ వెంషియన్ లో 6 ఆగష్టు 2016 న జరిగిన ASEAN ఎకనామిక్ మినిస్టర్స్ + ఇండియా కన్సల్టేషన్స్ & EAS విదేశాంగ మంత్రుల సమావేశం లో పాల్గొన్నారు.

5. 2015-16 లో భారత్ మరియు ASEAN ల మధ్య US$ 65.04 బిలియన్ల వాణిజ్యం జరిగింది మరి ఈ వాణిజ్యం విశ్వ వ్యాప్తంగా భారత్ జరిపిన మొత్తం వాణిజ్యం లో 10.12% గా వుంది. ASEAN-ఇండియా ట్రేడ్ ఇన్ సర్వీసెస్ మరియు ఇన్వెస్ట్మెంట్ అగ్రీమెంట్ల అమలు ద్వారా జులై 2015 లో ఏర్పరచబడ్డ ASEAN-ఇండియా ఫ్రీ ట్రేడ్ ఏరియా తో ASEAN-భారత్ ఆర్ధిక అనుసంధాన ప్రక్రియ మరింత ఊపునందుకుంది. సమతుల్యమైన రీజనల్ కంప్రెహెంసివ్ ఎకనామిక్ పార్ట్నర్షిప్ అగ్రీమెంట్ ఖరారు ఆ ప్రాంతము తో మన వాణిజ్యం మరియు పెట్టుబడి బంధాలను మరింత ముందుకు తీసుకువెళ్లగలవు.

6. ఆసియా పసిఫిక్ ప్రాంతము లో ఈస్ట్ ఆసియా సదస్సు నేతలు నేతృత్వం వహించే ప్రముఖ వేదిక. 2005 లో ఏర్పడిన దగ్గర నుండి, ఈస్ట్ ఆసియా యొక్క వ్యూహాత్మక, భౌగోళిక రాజనైతిక మరియు ఆర్ధిక వికాసం లో ఈ వేదిక ముఖ్యమైన పాత్ర పోషించింది. 10 ASEAN సభ్య దేశాలు కాకుండా, ఈస్ట్ ఆసియా సదస్సు లో భారత్, చైనా, జపాన్, రిపబ్లిక్ ఆఫ్ కొరియా, ఆస్ట్రేలియా, న్యూ జిలెండ్, యునైటెడ్ స్టేట్స్ మరియు రష్యా వున్నాయి.

7. ఈస్ట్ ఆసియా సదస్సు ను కనుగొన్న సభ్యునిగా, ఈస్ట్ ఆసియా సదస్సు పటిష్టం కావటానికి మరియు సమకాలీన సవాళ్లను ఎదుర్కోవటం లో అది మరింత ప్రభావవంతంగా మారటానికి , భారత్ కట్టుబడివుంది.

8. 11 వ ఈస్ట్ ఆసియా సదస్సు లో, మారీటైమ్ సెక్యూరిటి, తీవ్రవాదం, అస్త్ర వ్యాప్తి నిరోధం, అసాధారణ వలస వంటి అంశాలతో సహా అనేక ప్రయోజనకరమైన మరియు ఆందోళన కలిగిస్తున్న ప్రాంతీయ మరియు అంతర్జాతీయ విషయాలపై నేతలు చర్చిస్తారు. EAS లో ఆమోదనకై చర్చలో ఈ క్రింది మూడు స్టేట్మెంట్లు/డెక్లరేషన్లు వున్నాయి : వెంషియన్ డెక్లరేషన్ ఆన్ ప్రమోటింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కోపరేషన్ ఇన్ ఈస్ట్ ఆసియా, EAS డెక్లరేషన్ ఆన్ స్ట్రెంథెనింగ్ రెస్పోన్సెస్ టూ మైగ్రంట్స్ ఇన్ క్రైసిస్ అండ్ ట్రాఫికింగ్ ఇన్ పర్సన్స్ మరియు EAS స్టేట్మెంట్ ఆన్ నాన్-ప్రలిఫెరేషన్.

9. EAS తరువాత ఒక ప్రత్యేక కార్యక్రమములో, రీజనల్ కంప్రెహెంసివ్ ఎకనామిక్ పార్ట్నర్షిప్ (ఱCEP) చర్చల పై ఓ సంయుక్త ప్రకటన ఆమోదించనున్నారని ఆశిస్తున్నారు.

న్యూ ఢిల్లీ
సెప్టెంబర్ 01, 2016